క్లుప్తంగా

పరామర్శ



మహాముత్తారం: మండలకేంద్రానికి చెందిన అజ్మీరా భాస్కర్‌నాయక్ కొద్దిరోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాద్‌లోని యశోద ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. దీంతో అతడిని పెద్దపల్లి జెడ్పీచైర్మన్ పుట్ట మధు పరామర్శించి ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. మెరుగైన వైద్యం అందించాలని ఆస్పత్రి వైద్యులకు సూచించారు.

ఎల్‌ఓసీ అందజేత



మహాముత్తారం: మండలకేంద్రానికి చెందిన దుర్గం దుర్గమ్మ కిడ్నీకి సంబంధించిన వ్యాధితో నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతోంది. వైద్య ఖర్చుల నిమిత్తం మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు సీఎంఆర్‌ఎఫ్ ద్వారా రూ.లక్ష 50వేల ఎల్‌ఓసీ మంజూరు చేయించారు. కాగా ఆ పత్రాన్ని శ్రీధర్‌బాబు ఆస్పత్రి సహాయకుడు హైదరాబాద్‌లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో బాధిత బుధవారం కుటుంబసభ్యులకు అందజేశారు.

బ్యాంకు సేవలపై అవగాహన



మహదేవపూర్: తెలంగాణ గ్రామీణ బ్యాంకు సేవలను మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని బ్యాంకు మేనేజర్ లక్ష్మారెడ్డి అన్నారు. మండలంలోని బొమ్మాపూర్ గ్రామంలో బ్యాంకు అందిస్తున్న సేవలపై కళాజాత బృందంతో బుధవారం అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పద్మ, ఎస్‌హెచ్‌జీ సభ్యులు, కళాజాత బృందం సభ్యులు, మెజీషియాన్ చిరంజీవి పాల్గొన్నారు.

మండల అధ్యక్షుడిగా ఈర్ల శ్యాం



టేకుమట్ల(రేగొండ): గోరికొత్తపల్లి మండల ఆర్‌ఎంపీ, పీఎంపీ వెల్ఫేర్ అసోసియేషన్ మండల నూతన కమిటీని బుధవారం రేగొండ మండలంలోని కోటంచ శ్రీలక్ష్మీనరసింహస్వామి ఆలయ ప్రాంగణంలో ఆర్‌ఎంపీ, పీఎంపీ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు కత్తి సంపత్‌గౌడ్ ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా ఈర్ల శ్యాం, ప్రధాన కార్యదర్శిగా అక్కపల్లి రాజు, ఉపాధ్యక్షుడిగా రాయరాకుల కొముర‌య్య, కోశాధికారిగా పుట్ట రాంబాబు, ప్రచార కార్యదర్శిగా రంజిత్, సహాయ కార్యదర్శిగా శంకర్, గౌరవ అధ్యక్షుడిగా ముడుపు అశోక్‌రెడ్డిలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ నాయకులు వెంకటనారాయణ, కుమార్‌యాదవ్, రాజేందర్, లక్ష్మీనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

వాహనాల తనిఖీ



మహాముత్తారం: మండల కేంద్రంతో పాటు యామన్‌పల్లి తదితర గ్రామాల్లో పోలీసులు బుధవారం వాహన తనిఖీ నిర్వహించారు. ఎన్నికల కోడ్ ఉన్నందున ఎవరైన నగదు, వస్తువులను తరలించాలనుకుంటే వాటికి సంబంధించిన కాగితాలు ఉండాలని ఎస్సై సుధాకర్ తెలిపారు.

విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో మోటార్లు దగ్ధం



మహదేవపూర్: మండల కేంద్రంలో మంగళవారం అర్ధరాత్రి విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో కార్పెంటర్ కొత్తపల్ల సత్యనారాయణకు చెందిన విద్యుత్ మోటార్లు దగ్ధమైయ్యాయి. గాంధీనగర్‌లో అతడి కార్పెంటర్ షాపులో రాత్రి షార్ట్ సర్క్యూట్‌తో మోటార్లతో పాటుట దుగోడ మిషన్ కాలిపోయిందని తెలిపారు. దాదాపు రూ.లక్ష వరకు నష్టం జరిగిందని ప్రభుత్వం ఆదుకోవాలని బాధితుడు కోరారు.

కాంగ్రెస్‌తోనే పేదలకు న్యాయం



కాటారం: పార్టీలో నూతనంగా చేరిన వారితో ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు

టేకుమట్ల(రేగొండ): కాంగ్రెస్ పార్టీతోనే పేదలకు న్యాయం జరుగుతుందని పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ గండ్ర సత్యనారాయణరావు పేర్కొన్నారు. రేగొండ మండలంలోని భాగిర్తిపేట, జూబ్లీనగర్, దమ్మన్నపేట గ్రామాలకు చెందిన బీఎస్పీ, బీఆర్ఎస్, బీజేపీ నాయకులు బుధవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి సత్యనారాయణరావు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఆరు గ్యారంటీ పథకాలను తప్పకుండా అమలు చేస్తామని అన్నారు. రాష్ట్రంలో ప్రజా శ్రేయస్సు కేవలం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు ఉన్నారు.

కాటారం: కాటారం ఉపసర్పంచ్ నాయిని శ్రీనివాస్, బీఆర్ఎస్ మహిళా మండల అధ్యక్షురాలు ఎలుబాక సుజాతతో పాటు పలు వార్డుసభ్యులు, నాయకులు బుధవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. హైదరాబాద్‌లోని గాంధీ భవన్‌లో ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు సమక్షంలో వారు పార్టీలో చేరగా కండువా కప్పి ఆహ్వానించారు. బీఆర్ఎస్ మంథని నియోజకవర్గ ఇన్‌చార్జ్ పుట్టమధు వైఖరి నచ్చకపోవడంతో పార్టీలో చేరినట్లు వారు తెలిపారు. మంథనిలో ఎమ్మెల్యేగా శ్రీధర్‌బాబు గెలుపే లక్ష్యంగా పని చేస్తామని పేర్కొన్నారు. కాంగ్రెస్‌లో చేరిన వారిలో కాటారం గ్రామపంచాయతీ వార్డు సభ్యులు గోనె శ్రీనివాస్, మాచర్ల శ్రీజ రాజేందర్, నాయకులు కామిడి శ్రీనివాస్, చిలువేరు మహేశ్, సింగిరెడ్డి మదుకర్, నాయిని పవన్, నాయిని కల్యాణ్, నందకిశోర్, సంతోష్‌తో పాటు సుమారు 20 మంది ఉన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పంతకాని సమ్మయ్య, మండల అధ్యక్షుడు వేమునూరి ప్రభాకర్‌రెడ్డి, మహిళా అధ్యక్షురాలు జాడి మహేశ్వరీ, యూత్ అధ్యక్షుడు చీమల సందీప్, చీమల రాజు, ఆంగోతు సుగుణ, కుంభం స్వప్న తదితరులు ఉన్నారు.



పార్టీలోకి ఆహ్వానిస్తున్న గండ్ర సత్యనారాయణరావు

ముందస్తు బతుకమ్మ వేడుకలు



కేజీబీవీలో బతుకమ్మ పేరుస్తున్న ఉపాధ్యాయినులు, విద్యార్థినులు

కాటారం: కాటారం మండల కేంద్రంలోని వివేకనంద హై స్కూల్‌లో బుధవారం ముందస్తు బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. విద్యార్థినులు పూలను సేకరించుకొని వచ్చి స్వయంగా బతుకమ్మలు పేర్చారు. తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలకు అద్దం పట్టేలా విద్యార్థినులు బతుకమ్మ పాటలు పాడుతూ నృత్యాలు చేశారు. ఉపాధ్యాయులు బతుకమ్మ పండుగ ప్రత్యేకత, సద్దుల బతుకమ్మ, బతుకమ్మ నిమజ్జనం నేపథ్యాన్ని విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ వలుస వెంకటేశ్వర్లు, ప్రిన్సిపాల్ వందన, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కేజీబీవీలో..

మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల ఆశ్రమ పాఠశాలలో బుధవారం ముందస్తు బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థినులు, ఉపాధ్యాయినులు కలిసి బతుకమ్మలు పేర్చి బతుకమ్మ ఆడారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ చల్లా సునీత, ఉపాధ్యాయినులు, విద్యార్థినులు పాల్గొన్నారు.



పాఠశాలలో బతుకమ్మ ఆడుతున్న విద్యార్థినులు

‘అంగట్లో సరుకుల్లా ప్రభుత్వ పథకాలు’

గణపురం: ప్రభుత్వ పథకాలను అర్హులకు ఇవ్వకుండా అధికార పార్టీకి చెందిన నాయకులు అర్హతలేని వారికి అంగట్లో సరుకుల్లా అమ్ముకుంటున్నారని కాంగ్రెస్ పార్టీ ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ స్టేట్ వైస్ చైర్మన్ దూడపాక శంకర్ ఆరోపించారు. బుధవారం గణపురం మండలకేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. దళిత బంధు, గృహలక్ష్మి పథకాలను అధికార పార్టీకి చెందిన ప్రజాప్రతినిధులు, నాయకులు ముఠాలుగా ఏర్పడి ఒక్కో యూనిట్‌కు ధరలను నిర్ణయించి అసలైన లబ్ధిదారులకు ఇవ్వకుండా లక్షల రుపాయలు ఇచ్చిన వారికి మంజూరు చేస్తున్నారన్నారు. జిల్లా కలెక్టర్ స్పందించి విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రేపాక రాజేందర్, నాయకులు మామిండ్ల మల్లికార్జున్ గౌడ్, ఓరుగంటి కృష్ణ, మామిండ్ల మల్లేష్, చిలువేరు ఉదాయకర్, దూడపాక దుర్గయ్య తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న శంకర్

బీఆర్ఎస్‌కు రాజీనామా



మాట్లాడుతున్న సురేష్‌రెడ్డి

మల్హర్: బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసినట్లు కొండపేట గ్రామ పంచాయతీ పరిధిలోని కుంభంపల్లి గ్రామానికి చెందిన పార్టీ యూత్ నాయకుడు, తెలంగాణ ఉద్యమ నాయకుడు కుంభం సురేష్‌రెడ్డి తెలిపారు. కొయ్యూరు ప్రెస్‌క్లబ్‌లో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కేయూ విద్యార్థి నాయకుడిగా, మంథని డివిజన్‌లో బీఆర్ఎస్ పార్టీ నాయకుడిగా నిజాయితీగా సేవలు అందించినట్లు తెలియజేశారు. 2014లో పార్టీ అధినేత కేసీఆర్ ఆదేశానుసారం పుట్ట మధు నాయకత్వం కోసం పని చేసినట్లు ఆయన వెల్లడించారు. ఎలాంటి స్వార్థాలకు తలొగ్గక పార్టీ కోసం కష్ట పడితే పార్టీలో తగిన గుర్తింపు లేదని ఆవేదన వ్యక్తం చేశారు. మండల నాయకుల పనితీరుకు విసుగు చెంది 14 సంవత్సరాల పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేసినట్లు స్పష్టం చేశారు.

నియామకం



నియామకపత్రం అందజేస్తున్న నాయకులు

కాళేశ్వరం: మహదేవపూర్ మండలం పలుగుల గ్రామానికి చెందిన గారె శంకర్‌ను కాంగ్రెస్‌పార్టీ ఎస్సీసెల్ మండల ఉపాధ్యక్షుడిగా ఏఐసీసీ కార్యదర్శి, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ళ శ్రీధర్‌బాబు ఆదేశాలతో జిల్లా ఎస్సీసెల్ అధ్యక్షుడు దండు రమేష్, నియోజకవర్గం అధ్యక్షుడు సత్యం నియమించారు. ఈ మేరకు నియమకపత్రాన్ని కాంగ్రెస్‌పార్టీ మండల అధ్యక్షుడు అక్బర్‌ఖాన్, మండల ఎస్సీసెల్ అధ్యక్షుడు లేతకరి రాజబాపు, ఎస్సీసెల్ మండల ప్రధానకార్యదర్శి చేకూర్తి శంకరయ్యలు బుధవారం అందజేశారు. వారి వెంట నాయకులు కోరాల సురేందర్, మచ్చ కిష్టయ్య, వడ్లకొండ సమ్మయ్య, మానెం మహేష్, సంతోష్, బాపురెడ్డి పాల్గొన్నారు

క్రీడలకు సర్వం సిద్ధం



మేడారంలోని క్రీడా మైదానాన్ని పరిశీలిస్తున్న స్పోర్ట్స్ అధికారులు, పీడీలు



సిద్ధమవుతున్న కోర్టు

- నేటి నుంచి గిరిజన విద్యార్థులకు ఆటల పోటీలు
- ములుగు, భూపాలపల్లి పరిధిలో డివిజన్ల వారీగా క్రీడలు
- మైదానాలను సిద్ధం చేసిన వ్యాయామ ఉపాధ్యాయులు

ఏటూరునాగారం: గిరిజన విద్యార్థుల్లో ఉన్న క్రీడా నైపుణ్యాన్ని వెలికితీసేందుకు ఐటీడీఏ పరిధిలోని గిరిజన ఆశ్రమ పాఠశాలలు, వసతి గృహాల్లో చదువుకుంటున్న బాల బాలికల గిరిజన క్రీడాకారులకు క్రీడోత్సవాలను నేడు, రేపు నిర్వహించనున్నారు. ఇందు కోసం ములుగు, భూపాలపల్లి జిల్లాలోని మండలాలను డివిజన్‌గా విభజించి డివిజన్ స్థాయి క్రీడలను నిర్వహిస్తున్నారు. ఈ డివిజన్ స్థాయి క్రీడల్లో గెలుపొంది ప్రతిభ కనబర్చిన క్రీడారులను జోనల్ స్థాయి అనగా ఆరు జిల్లాలకు ఒక టీంను పంపుతారు. ఇలా రెండు రోజుల పాటు జరిగే క్రీడోత్సవాలకు ఆయా క్రీడలు ఆడించే క్రీడా మైదానాలను చదును, శుభ్రం చేశారు.

డివిజన్ స్థాయిలో సెక్రెటరీల నియామకం

ములుగు, జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో డివిజన్ స్థాయి సెక్రెటరీగా ప్రధానోపాధ్యాయులను, ఆర్గనైజింగ్‌గా సెక్రటరీగా పీడీలను నియమించారు. భూపాలపల్లి డివిజన్ -1లో భూపాలపల్లి, కాటారం, మహాదేవ్‌పూర్, మల్హర్‌రావు, పలిమెలకు పీజీహెచ్‌ఎం సెక్రటరీగా రవిశంకర్, ఆర్గనైజింగ్ సెక్రటరీగా పీడీ వీరన్నను నియమించగా ఈ క్రీడలను భూపాలపల్లిలో నిర్వహిస్తారు. అలాగే ములుగు డివిజన్ -2 లో ములుగు, గోవిందరావుపేట, వెంకటాపురం(ఎం), తాడ్వాయిలకు హెచ్‌ఎం కల్తి శ్రీనివాస్, పీడీ గడ్డం లక్ష్మీనారాయణను నియమించి ఈ క్రీడలను మేడారం ఇంగ్లీష్ మీడియంలో నిర్వహిస్తారు. ములుగు డివిజన్ 3లో వాజేడు, వెంకటాపురం(కె)లకు చెందిన విద్యార్థులు పేరూరు క్రీడా మైదానంలో క్రీడలను నిర్వహించేందుకు పీజీహెచ్‌ఎం జోగయ్య, పీడీ నాగేంద్రబాబులను నియమించారు.

అండర్-14, 17 విభాగాలకు క్రీడలు

ఆశ్రమ పాఠశాలలు, వసతి గృహాలల్లో చదువుకుంటున్న బాల బాలికలకు అండర్ 14, అండర్ 17 విభాగాల్లో కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, క్యారమ్స్, అర్చరీ, టెన్నికాయిట్, 100 మీటర్స్, 200, 400, 800, 1500, 3000 పరుగు పందెం పోటీలను నిర్వహించనున్నారు. అలాగే 4 ఇంటు 400 రిలే, 4 ఇంటు 100 రిలే, షాట్‌పుట్, డిస్కస్ త్రో, లాంగ్‌జంప్ వంటి పోటీలను రెండు రోజుల పాటు నిర్వహిస్తారు.

ఆర్థిక సాయం



ఆర్థిక సాయం అందిస్తున్న నాయకులు

టేకుమట్ల: మండలంలోని గర్మిళ్లపల్లి గ్రామానికి చెందిన దాసరి రాజమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది. దీంతో బాధిత కుటుంబాన్ని జీఎంఆర్ ట్రస్టు ప్రధాన కార్యదర్శి గండ్ర గౌతమ్‌రెడ్డి ఆదేశాల మేరకు బీఆర్ఎస్ మండల నాయకులు రూ.3000ఆర్థిక సాయం అందించారు. సర్పంచ్ నల్లబెల్లి రవీందర్, పెర్కారి నర్సింగరావు, ఎండీ అక్రం, సమ్మయ్య, శ్రీనివాస్, నరేష్, తదితరులు ఉన్నారు.

బీజేపీ ఎమ్మెల్యే టికెట్ కేటాయించాలి



లక్ష్మణ్‌ను కలిసిన వీరగోపాల్

టేకుమట్ల(రేగొండ): అసెంబ్లీ ఎన్నికల్లో భూపాలపల్లి నియోజకవర్గం బీజేపీ ఎమ్మెల్యే టికెట్ కేటాయించాలని రేగొండ మండలంలోని గూడెపల్లి గ్రామానికి చెందిన లింగంపెల్లి వీరగోపాల్ బుధవారం హైదరాబాద్‌లో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి, పార్లమెంటరీ బోర్డు సభ్యుడు లక్ష్మణ్, రాష్ట్ర ఇన్‌చార్జ్ తరుణ్‌చుగ్, సునీల్ బన్సల్, రాష్ట్ర ఎన్నికల ఇన్‌చార్జ్ ప్రకాష్‌జావేడ్కర్‌లను కలిసి కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఏబీవీపీ రాష్ట్ర కార్యదర్శిగానే కాకుండా స్వదేశీ జాగరన్ మంచ్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శిగా, ఆర్‌ఎస్‌ఎస్ పలు బాధ్యతలు చేపట్టినట్లు తెలిపారు. విద్యార్థి నేతగా ఎన్నో కార్యక్రమాలు చేపట్టి, ప్రస్తుతం సాంఘిక, ధార్మిక కార్యక్రమాలను నిర్వర్తిస్తున్నట్లు తెలిపారు.

తాత్కాలిక వంతెన నిర్మాణ పనులు



కొనసాగుతున్న తాత్కాలిక వంతెన పనులు

టేకుమట్ల: రాఘవరెడ్డిపేట-టేకుమట్ల మధ్య గల చలివాగు వంతెన ఇటీవల కురిసిన భారీ వర్షాల వరదలకు కూలిపోవడంతో మండల కేంద్రానికి వాగవతలి గ్రామాలకు రవాణా పూర్తిగా స్తంభించింది. దీంతో వాగవతలి గ్రామాల ప్రజలు మొగుళ్లపల్లి నుంచి చిట్యాల మీదుగా టేకుమట్ల మండల కేంద్రానికి సుమారు 20కిలో మీటర్ల దూరం అదనంగా ప్రయాణించాల్సి వస్తుంది. ప్రయాణ భారంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పలువురు మండల ప్రజా ప్రతినిధులు ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డిని కలిసి రవాణా సౌకర్యార్థం తాత్కాలిక వంతెన నిర్మాణం చేపట్టాలని కోరగా కలెక్టర్ చొరవతో సింగరేణి నిధులతో తాత్కాలిక వంతెన నిర్మాణాన్ని నిర్మిస్తున్నారు. దసరా పండగ సీజన్‌లో మండల కేంద్రానికి వందలాది మంది ప్రజలు నిత్యావసర సరుకుల నిమిత్తం మండల కేంద్రానికి వచ్చేందుకు వీలుగా మరో వారం రోజుల్లో వంతెన పనులు పూర్తి చేసి, రవాణా సౌకర్యాన్ని అందుబాటులోకి వస్తుందని ప్రజాప్రతినిధులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

డ్రైవింగ్ శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి



ఉచిత డ్రైవింగ్ తరగతులను ప్రారంభిస్తున్న జెడ్పీటీసీ

చిట్యాల: ఉచిత డ్రైవింగ్ శిక్షణ తరగతులను యువతి, యువకులు సద్వినియోగం చేసుకోవాలని జెడ్పీటీసీ గొర్రె సాగర్ కోరారు. బుధవారం మండలంలోని చల్లగరిగ గ్రామంలో జీఎంఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత డ్రైవింగ్ శిక్షణ తరగతులను ఆయన ప్రారంభించి మాట్లాడారు. భవిష్యత్‌లో ప్రతి ఒక్కరికి డ్రైవింగ్‌తో పాటు డ్రైవింగ్ లైసెన్స్ అవసరం అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ కర్రె మంజుల అశోక్‌రెడ్డి, బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి ఎరుకొండ రాజేందర్, నాయకులు, యవకులు, తదితరులు పాల్గొన్నారు.

గంజాయి విక్రయిస్తున్న ఇద్దరి అరెస్ట్



తహసీల్దార్ ముందు బైండోవర్ చేసిన పోలీసులు

గణపురం: మండలకేంద్రంలో గంజాయి విక్రయిస్తున్న ఇద్దరు యువకులను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎస్సై మచ్చ సాంబమూర్తి తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం.. మండలకేంద్రానికి చెందిన కోయిలా అంబేద్కర్(20) పెండ్యాల వెంకటేష్(20)లు బీజాపూర్ నుంచి తక్కువ ధరకు గంజాయి కొనుగోలు చేసి తీసుకచ్చి ఇక్కడ విక్రయిస్తున్న క్రమంలో పాత తహసీల్దార్ కార్యాలయం వద్ద వారిని అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. వారి వద్ద 200గ్రా గంజాయిని స్వాధీనం చేసుకుని అరెస్టు చేసినట్లు పేర్కొన్నారు. ఈ మేరకు వారిని తహసీల్దార్ సతీష్‌కుమార్ వద్ద బైండోవర్ చేసినట్లు వివరించారు. యువత చెడు అలవాట్లకు బానిసలు కావద్దని ఎవరైన అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే 87126 58122 ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలని సూచించారు.

మావోయిస్టులకు సహకరిస్తే చర్యలు



మాట్లాడుతున్న ఎస్సై రాజ్‌కుమార్.

మహదేవపూర్: గ్రామాల్లో మావోయిస్టులకు సహకరిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై రాజ్‌కుమార్ అన్నారు. బుధవారం పెద్దంపేట గ్రామంలో పోలీసులు కార్డన్‌సెర్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై గ్రామస్తులతో మాట్లాడుతూ.. గ్రామంలోకి అనుమానితులు కొత్త వ్యక్తులు ఎవరు వచ్చిన పోలీసులకు తెలుపాలన్నారు. ఈ కార్యక్రమంలో సివిల్, సీఆర్పీఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు.

బెల్టుషాపులపై పోలీసుల దాడులు



స్వాధీనం చేసుకున్న మద్యంతో ఎస్సై రాజ్‌కుమార్

మహదేవపూర్: రాష్ట్ర వ్యాప్తంగా ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చినందున ఎలాంటి అవంఛనీయ సంఘటనలు జరుగకుండా మండల వ్యాప్తంగా బుధవారం బెల్టు షాపులపై ఎస్సై రాజ్‌కుమార్ ఆధ్వర్యంలో దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో పెద్దంపేట, సురారం, మహదేవపూర్, గ్రామల్లో దాడులు నిర్వహించి మహదేవపూర్‌లో, సురారంలో, పెద్దంపేటలో బీర్లు, మందు స్వాధీనం చేసుకుని ఆరుగురిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

మద్యం పట్టివేత

చిట్యాల: మండలంలోని పలు గ్రామాల్లోని బెల్టు షాపులలో అక్రమంగా అమ్ముతున్న మద్యం సీసాలను బుధవారం పోలీసులు పట్టుకున్నారు. ఎస్సై జంగిలి రమేష్ తెలిపిన వివరాల ప్రకారం మండల కేంద్రానికి చెందిన బుర్ర రాములు, గిద్దెముత్తారానికి చెందిన సీలోతు వెంకటనాయక్, జడల్‌పేటకు చెందిన చిక్కుల వెంకటేశ్వర్లు వద్ద మద్యం సీసాలు దొరకడంతో వాటిని పట్టుకుని వారిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. కాగా పట్టుకున్న మద్యం ధర విలువ రూ.29,616 ఉంటుందన్నారు. మండలంలో ఎవరైనా మద్యం అమ్మితే కఠిన చర్యలు తప్పవని ఎస్సై హెచ్చరించారు.

అంతర్జాతీయ బాలికా దినోత్సవం

ఏటూరునాగారం: మండల పరిధిలోని ఆకులవారి ఘనపురం బాలికల ఆశ్రమ పాఠశాలలో బుధవారం అంతర్జాతీయ బాలికా దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు టీమ్ అవర్ జనరేషన్ డిజిటల్ జనరేషన్ అనే అంశాలపై వ్యాసరచన పోటీలను నిర్వహించి బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో డీడబ్ల్యూఓ ప్రేమలత, ప్రొటక్షన్ అధికారి కృష్ణవేణి చైల్డ్ టీమ్ సభ్యులు రాంబాబు, పాఠశాల హెచ్‌ఎం రేవతి, ఉపాధ్యాయులు శ్రీలత తదితరులు ఉన్నారు.

వాజేడు: బాలికలపై ప్రతి ఒక్కరూ గౌరవ భావం కలిగి ఉండాలని వెంకటాపురం(కె) ఐసీడీఎస్ ప్రాజెక్ట్ అధికారిని ముత్తమ్మ అన్నారు. మండల పరిధిలోని జంగాలపల్లి గ్రామంలో ఉన్న కస్తూరిబా గాంధీ పాఠశాలలో అంతర్జాతీయ బాలికా దినోత్సవాన్ని నిర్వహించారు.

కమిటీ ఎన్నిక



ఎన్నికైన కమిటీ సభ్యులు

కాటారం: చర్చ్ పాస్టర్స్ కాటారం డివిజన్ కమిటీని బుధవారం మండల కేంద్రంలో ఇండియా మిషన్ చర్చ్‌లో నిర్వహించిన సమావేశంలో ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా పాస్టర్ యం.డేవిడ్‌మార్క్, ఉపాధ్యక్షుడిగా ఆదాము, సెక్రటరీగా జీవరత్నం, జాయింట్ సెక్రటరీగా కృపావరం, కోశాధికారిగా బాన్సిలాల్, సలహాదారులుగా ఐసాక్, దానియేలు, సభ్యులుగా ప్రకాశ్, జాన్, పాల్ గట్టయ్య, రవి, జెకయ్య ఎన్నికయ్యారు. నూతన కమిటీకి ఆయా మండలాల్లోని పాస్టర్లు అభినందనలు తెలిపారు.